

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



చంద్రబాబు జీవితం.. ప్రజల కోసం!: భువనేశ్వరి 4

జార్ఖండ్ కొత్త సీఎంగా చంపై సోరెన్ ఈడీ అరెస్ట్ నేపథ్యంలో హేమంత్ సోరెన్ రాజీనామా 7

పేదరికాన్ని పారద్రోలుతున్నాం పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 16

**Voice of the leader**

ఏపీలో ఊరూరా జగన్ గూండారాజ్ తప్ప ప్రభుత్వం లేదు. మార్టూరులో మారణాయుధాలతో మైనింగ్ తనిఖీలేంటి? క్రోసూరులో రౌడీ మూకల విధ్వంసానికి పోలీసులు సహకరిస్తారా? రౌడీలతో తనిఖీలకు వచ్చిన ఘటన గూండారాజ్?కు ఉదాహరణ. ప్రశ్నించిన వారిపైనే కేసులు పెట్టి అరెస్టు చేయడమేంటి? ఎమ్మెల్యే కుమారుడు ప్రజల ఆస్తులపై దాడికి దిగితే పోలీసులు సహకరిస్తారా? పోలీసు శాఖ గౌరవాన్ని దిగజార్చిన ఘటనలపై స్పందించని డీజీపీ ఎందుకు?

– నారా చంద్రబాబునాయుడు

# ఊరూరా గూండా రాజ్యమే



## జగన్‌రెడ్డి అరాచక పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం, చేష్టలుడిగిన ప్రభుత్వం

- మార్టూరు, క్రోసూరు ఘటనలు రౌడీ రాజ్యానికి నిదర్శనం
- పోలీసు శాఖను చట్టబద్ధంగా నడపలేని డీజీపీ వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవాలి
- హోంగార్డు నుంచి సెల్యూట్ తీసుకునే అర్హతను కూడా ఆ జిల్లాల ఎస్పీలు కోల్పోయారు
- ప్రజల సొమ్ము జీతంగా తీసుకునే అధికారులు ఆత్మ విమర్శ చేసుకోవాలి

2

టీడీపీ అధినేత చంద్రబాబు మండిపాటు



టీడీపీవాలని తరుముతున్న పోలీసులు

17

## కౌంట్‌డౌన్ కామెంట్రీ



అధికారంలోకి రాకముందు - జంబో డీఎస్సీకి నోటిఫికేషన్ ఇస్తానని ఎన్నికల మేనిఫెస్టో ప్రామిస్ చేసిన జగన్.. జీవితకాలం లేటుగా అధికారం నుంచి దిగిపోయేముందు అసలు చేశారు. నోటిఫికేషన్ బూచి చూపించి నిరుద్యోగ యువత జీవితాలతో వైసీపీ ప్రభుత్వం ఆటలాడుతోంది.

అద్గదిగో ఆరు-వేలు
ఇద్గదిగో డీఎస్సీ
ఆరుబయట నిలబడి
ఇకిలించెను వైసీపీ!!

ఏమయ్యా.. జలగయ్యా
ఇప్పగానె జం-బోలు
నమ్మలేరు నీ-మాటలు
ఎలచ్చన్ల స్టంటులు!!

విసిగిపోయె పోరగాళ్లు
అబద్ధాలు వినివినీ
రెడీగుండ్రు యువ-తంతా
తరిమికొట్ట జలగని!!

హనుమంతుడి ముందా
నీ - ఎత్తుకు పైయెత్తులు
చంద్రబాబు స్పీడుముందు
సాగవు.. కుయుక్తులు!!

- మహాదేవ

## మీకు పార్టీ అండగా ఉంటుంది...

# అధైర్యపడొద్దు



- కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా
- ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయం

5

## అవినీతి, అక్రమాలపై

# ప్రశ్నిస్తే దాడులా?

- పట్టపగలు ప్రజా సంపద లూటీ చేస్తుంటే చూస్తూ కూర్చోవాలా?
- ఎమ్మెల్యే ఇసుక దందాను బయటపెట్టినందుకే కంచేటి సాయిపై కక్ష సాధింపులు
- సీఎం, డీజీపీలకు ఈ ఆగడాలు కనిపించవా?
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం

2

## లాలూచీలు, లాబీయింగుల్లో దిట్ట జగన్‌రెడ్డి: బొండా ఉమా

6

## దిగిపోయే ముందు భారీ భూదోపిడీకి జగన్ స్కెచ్

- పట్టాభి

8

## ఎన్నికల కోసమే డీఎస్సీ పేరుతో జగన్నాటకం!

- అధికారం చివరిదశలో ఉద్యోగాల పేరిట మోసం
- అబద్ధాలు, మోసాలు, వంచనకు బ్రాండ్ అంబాసిడర్ జగన్
- ఇంటికెళ్లేముందు ఈ ఉత్తుత్తి హడావుడి ఏమిటని జగన్‌పై మండిపడ్డ లోకేష్

2



# ఊరూరా గూండా రాజ్యమే

- జగన్‌రెడ్డి అరాచక పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం, చేష్టలుడిగిన ప్రభుత్వం
- మార్టూరు, క్రోసూరు ఘటనలు రౌడీ రాజ్యానికి నిదర్శనం
- పోలీసు శాఖను చట్టబద్ధంగా నడపలేని డీజీపీ వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవాలి
- హెూంగార్డు నుంచి సెల్యూట్ తీసుకునే అర్హతను కూడా ఆ జిల్లాల ఎస్పీలు కోల్పోయారు
- ప్రజల సొమ్ము జీతంగా తీసుకునే అధికారులు ఆత్మ విమర్శ చేసుకోవాలి
- టీడీపీ అధినేత చంద్రబాబు మండిపాటు

అమరావతి: రాష్ట్రంలో పాలనా వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని, ఊరూరా జగన్ గూండా రాజ్ మాత్రమే సాగుతోందని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు మండిపడ్డారు. మార్టూరులో మారణాయుధాలతో మైనింగ్ అధికారుల తనిఖీలు, క్రోసూరులో రౌడీ మూకల విధ్వంసానికి పోలీసుల సహకారం అనేది పూర్తిగా గాడి తప్పిన పాలనకు నిదర్శనం అన్నారు. మార్టూరులో గూండాలతో, మారణాయుధాలతో గ్రానైట్ పరిశ్రమల్లో తనిఖీల పేరిట అధికారులు చేసిన అరాచకం వ్యవస్థల విధ్వంసానికి నిదర్శనం ఒక ప్రకటనలో చంద్రబాబు తప్పుబట్టారు. మైనింగ్ శాఖలో ఒక ఏడీ స్థాయి అధికారి రౌడీలను వెంటబెట్టుకుని తనిఖీలకువచ్చిన ఘటన రాష్ట్రంలో సాగుతున్న గూండా రాజ్యానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. దీనిని ప్రశ్నించిన వారిపైనే కేసుల పెట్టి అరెస్టు చేసినందుకు పోలీసులు, అధికారుల సిగ్గుపడాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా క్రోసూరులో ఎమ్మెల్యే కొడుకు వందల మందితో ప్రజల ఆస్తులపై దాడికి దిగితే చర్యలు తీసుకోకపోగా పోలీసులు సహకరించడాన్ని చంద్రబాబు తప్పు పట్టారు.

రాష్ట్ర పోలీసు శాఖ గౌరవాన్ని దిగజార్చిన ఇలాంటి ఘటనలపై స్పందించని డీజీపీ ఎందుకని చంద్రబాబు ప్రశ్నించారు. తాను అధిపతిగా ఉన్న వ్యవస్థను తానే నడిపించలేని పరిస్థితి వచ్చినప్పుడు డీజీపీ ఆ స్థాయి పోస్టులో కూర్చోవడానికి అనర్హులు అన్నారు. ఒకప్పుడు దేశం కీర్తించిన మన పోలీసు శాఖ కళ్ల ముందు పతనం అవుతుంటే కట్టడి చేయలేని డీజీపీ తక్షణమే వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవాలని సూచించారు. కిందిస్థాయి అధికారులు తప్పు చేస్తే సరిదిద్దాల్సిన జిల్లా ఎస్పీలు... వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా అరాచకాలకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. చట్టాన్ని అమలు చేయలేని ఆయా జిల్లాల ఎస్పీలు ఖాకీ యూనిఫాం తీసేసి వైసీపీ జెండానే యూనిఫాంగా కుట్టించుకోవాలని చంద్రబాబు సూచించారు. పోలీసు శాఖలో ఇలాంటి అసమర్థ ఎస్పీలు,అధికారులు హెూంగార్డుతో సెల్యూట్ కొట్టించుకునేందుకు కూడా అర్హులు కాదని మండి పడ్డారు. ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటున్న అధికారులు... చట్టానికి కట్టుబడి పని చేయాలని చంద్రబాబు అన్నారు. మరో రెండు నెలల్లో ఈరౌడీమూకలను ప్రజాకోర్టు శిక్షిస్తుందని, తప్పు చేసిన అధికారులను న్యాయస్థానాలు తప్పక శిక్షిస్తాయని చంద్రబాబు స్పష్టం చేశారు.


టీడీపీ కార్యకర్తలను అడ్డుకుంటున్న పోలీసులు

### పెదవేగి, ముద్దనూరుల్లో పేట్రేగిన వైసీపీ మూకలు

వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని అర్థమైన వైసీపీ నాయకులు ఎక్కడికక్కడ టీడీపీ వారిపై దాడులకు దిగుతున్నారు. వరుసగా పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం తొండెపి, పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు, బాపట్ల జిల్లా మార్టూరు, బల్లికురవ గ్రామాల్లో జరిగిన దాడులపై ఎన్ని విమర్శలు వస్తున్నప్పటికీ వైసీపీ మూకలు ఏ మాత్రం వెనక్కి తగ్గటం లేదు. మంగళవారం అర్ధరాత్రి ఏలూరు జిల్లాలోని పెదవేగిలో, బుధవారం వైఎస్సార్ జిల్లా ముద్దనూరులో టీడీపీ వారిపై దాడులకు తెగబడ్డారు. ఏలూరు జిల్లాలోని పెదవేగి మండలంలో గ్రావెల్ మాఫియా రెచ్చిపోయింది. వైసీపీ మాఫియా అర్ధరాత్రి అక్రమంగా గ్రావెల్ తవ్విస్తుండగా టీడీపీ నాయకుడు, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అడ్డుకున్నారు. చింతమనేని రాకతో లోడింగ్ పాయింట్ వద్దే టిప్పర్లు, జేసీబీలను వదిలేసి గ్రావెల్ మాఫియా పరారైంది. అక్రమ తవ్వకాలపై ఆర్డీవోకు సమాచారం ఇచ్చి చర్యలు తీసుకోవాలని చెప్పి చింతమనేని అక్కడి నుంచి వెళ్లిపోయారు. విషయం తెలిసిన వెంటనే పెదవేగి పోలీసులు, రెవిన్యూ సిబ్బంది ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. అయితే చింతమనేని వెళ్లిపోయారని సమాచారం అందుకున్న వెంటనే వైసీపీ గూండాలు ఒక్కసారిగా దూసుకొచ్చారు. పోలీసులు వివరాలు నమోదు చేస్తూ ఉండగానే టీడీపీ నాయకులపై దాడులకు తెగబడ్డారు. పోలీసుల సమక్షంలోనే చింతమనేని అనుచరులపై కర్రలు, రాళ్లతో పైశాచికంగా దాడి చేశారు. పలు కార్లను ధ్వంసం చేశారు. అయితే ఇంత జరుగుతున్నప్పటికీ పోలీసులు చోద్యం చూస్తూ నిల్చోవడం విమర్శలకు దారి తీసింది. మరోవైపు వైసీపీ మూకల దాడిని టీడీపీ నాయకులు తీవ్రంగా ప్రతిఘటించారు. దాదాపు గంటన్నరకుపైగా వైసీపీ దాడుల పర్వం సాగింది. ఈ దృశ్యాలను కవరేజ్ చేస్తున్న మీడియా ప్రతినిధులను వైసీపీ నేతలు బెదిరించి మరీ వీడియోలు తొలగించారు. జెడ్పీ చైర్మన్ భర్త ఘంటా ప్రసాద్, వైసీపీ నాయకులు కామిరెడ్డి నాని సహా పలువురు వైసీపీ నాయకులు ఘటనా ప్రాంతంలోనే ఉన్నారు. ధ్వంసం అయిన కార్లను పోలీసులు బుధవారం తెల్లవారుజామున ఘటనా ప్రాంతం నుంచి క్రేన్లతో తొలగించారు.

వైఎస్సార్ జిల్లా ముద్దనూరులో జమ్మలమడుగు వైసీపీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అనుచరులు కర్రలు, రాళ్ళతో టీడీపీ నేత శశిధర్‌రెడ్డి అనుచరులపై దాడి చేశారు. ఆయన ఇటీవలే వైసీపిని వీడి టీడీపీలో చేరారు. ముద్దనూరులోని ఆయన అనుచరులు కూడా బుధవారం టీడీపీలో చేరేందుకు సిద్ధపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తన అనుచరులను వెంటబెట్టుకొని వచ్చి వారితో వాగ్వాదానికి దిగారు. టీడీపీ జమ్మలమడుగు ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డి కూడా అక్కడకు చేరుకున్నారు. దీంతో వైసీపీ మూకలు రాళ్ల దాడికి దిగాయి. పోలీసులు వారిని నియంత్రించలేక, భూపేష్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ వైసీపిలో అసహనం, అభద్రతాభావం పెరిగిపోతే, ఈ భౌతిక దాడులు కూడా ఇంకా పెరిగిపోవచ్చు.

# ఎన్నికల కోసమే డీఎస్సీ పేరుతో జగన్నాటకం!

- అధికారం చివరిదశలో ఉద్యోగాల పేరిట మోసం
- అబద్ధాలు, మోసాలు, వంచనకు బ్రాండ్ అంబాసిడర్ జగన్
- ఇంటికెళ్లేముందు ఈ ఉత్తుత్తి హడావుడి ఏమిటని జగన్‌పై మండిపడ్డ లోకేష్



ఎన్నికలకు రెండునెలల ముందు డీఎస్సీ నోటిఫికేషన్ అంటూ ముఖ్యమంత్రి సరికొత్త జగన్నాటకానికి తెరలేపాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. అధికారంలోకి వచ్చి ఐదేళ్లు పూర్తవుతుండగా, ఇన్నాళ్లూ ఉపాధ్యాయుల భర్తీని పట్టించుకోకుండా, ఇప్పుడు రాజకీయ ఎత్తుగడలో భాగంగా ఎన్నికల ముందు హడావుడి చేస్తున్నారని ఒక ప్రకటనలో లోకేష్ తప్పుబట్టారు. అబద్ధాలు, మోసాలు, వంచనకు బ్రాండ్ అంబాసిడర్ అయిన జగన్.. గత ఎన్నికల ముందు 23 వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయి, మెగా డీఎస్సీ ఇస్తా అన్నాడు. ఆ తర్వాత ఏడాదికి ఒక డీఎస్సీ అన్నాడు. గిరిజన యువతకు ప్రత్యేక డీఎస్సీ అన్నాడు. ఇప్పుడు చివరకు ప్రజాగ్రహానికి గురై ఇంటికెళ్లే ముందు 6వేల పోస్టులు భర్తీ చేస్తానంటున్నాడు. 2021 - 22 నాటికి ఏపీలో 50 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 12, 386 పాఠశాలలు ఒక్క ఉపాధ్యాయుడితోనే నడుస్తున్నాయని పార్లమెంట్ సాక్షిగా కేంద్రం చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా 18 వేల ఖాళీలు ఉన్నాయి కానీ 8,366 పోస్టులు భర్తీ చేస్తామని మంత్రి బొత్స అసెంబ్లీలో సెలవిచ్చారు.

ఇప్పుడు అందులో కూడా 2,366 పోస్టులు కోతపెట్టి 6 వేల పోస్టులకు నోటిఫికేషన్ అంటున్నారు. ముఖ్యమంత్రి జగన్, విద్యామంత్రి బొత్స మాత్రం పూటకోమాట చెబుతూ చివరకు నిరుద్యోగులను నిండా ముంచేశారు. 2014-19 నడుమ రెండు మెగా డీఎస్సీలు ప్రకటించి 16,790 మంది నిరుద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత చంద్రబాబు నాయుడుది.

కేవలం ఎన్నికల కోసమే జగన్ ఇప్పుడు నోటిఫికేషన్ పేరుతో నిరుద్యోగుల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. మరో 3వారాల్లో ఎలక్షన్ నోటిఫికేషన్ రానున్న తరుణంలో జగన్ చేస్తున్న హడావిడి వెనుక ఆంతర్యమేమిటో తెలుసుకోలేని అమాయకులా విద్యావంతులైన నిరుద్యోగులు? ఇప్పుడు నోటిఫికేషన్ ఇస్తే పరీక్ష ఎప్పుడు నిర్వహిస్తారు? పోస్టులు ఎప్పుడు భర్తీ చేస్తారు? ఎన్నికల సమయానికి ఈ ప్రక్రియ పూర్తి చేయడం సాధ్యమయ్యే పనేనా? ఎంతకాలం ఈ మోసపు వాగ్దానాలు? ఎన్నిరోజులు నిరుద్యోగులను ఇలా వంచనకు గురిచేస్తారు? చిత్తశుద్ధి లేని ఇలాంటి జిమ్మిక్కులు ఆపి జర సర్దుకోండి జగన్ అని లోకేష్ విమర్శించారు.

# నేడు శ్రీశైలం మల్లన్నను దర్శించుకోనున్న లోకేష్

అమరావతి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలం దేవస్థానాన్ని సందర్శించనున్నారు. ఉదయం 7.30 గంటలకు హైదరాబాద్‌లోని నివాసం నుంచి బయలుదేరనున్న లోకేష్ 9గంటలకు శ్రీశైలం మండలం సున్నిపెంట చేరుకుంటారు. అక్కడనుంచి బయలుదేరి 9.30గంటలకు సాక్షిగణపతి ఆలయాన్ని సందర్శిస్తారు. 9.40కి శ్రీశైలం ఆలయానికి చేరుకుంటారు. అక్కడ శ్రీభ్రమరాంబికా మల్లికార్జునస్వామిని దర్శించుకొని స్వామివారి పూజల్లో పాల్గొంటారు. 10.30కి అక్కడనుంచి బయలుదేరి సున్నిపెంట చేరుకొని, అనంతరం హైదరాబాద్ బయలుదేరి వెళతారు.

### అవినీతి, అక్రమాలపై ప్రశ్నిస్తే దాడులా?

- పట్టపగలు ప్రజా సంపద లూటీ చేస్తుంటే చూస్తూ కూర్చోవాలా?
- ఎమ్మెల్యే ఇసుక దందాను బయటపెట్టినందుకే కంచేటి సాయిపై కక్ష సాధింపులు
- సీఎం, డీజీపీలకు ఈ ఆగడాలు కనిపించవా?
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం



అమరావతి: అవినీతి, అక్రమాలపై ప్రశ్నించిన వారిపై కక్షసాధింపులకు పాల్పడటం జగన్ రెడ్డి నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యేల వరకు అలవాటుగా మారిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ఎమ్మెల్యేల అవినీతి, అక్రమాలను ప్రశ్నించినవారిపై బహిరంగంగా దాడులకు పాల్పడి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు విమర్శించారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు ఇసుక దందాను ఆధారాలతో సహా బట్టబయలు చేసినందుకే టీడీపీ నేత కంచేటి సాయిపై కక్షసాధింపులకు పాల్పడుతున్నారు. అతని అనుచరుడు రాము దుకాణంపై ఎమ్మెల్యే కుమారుడు కళ్యాణ్ దగ్గరుండి దాడి చేయించటం దుర్మార్గం. సాయిపై దాడి చేస్తామంటూ వైసీపీ నేతలు బహిరంగంగా కర్రలు పట్టుకుని తిరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారు? ప్రజాప్రతినిధులుగా ఉండి ప్రజా సంపద దోచుకోవటం ఏంటని ఎమ్మెల్యేని ప్రశ్నించటం తప్పా? ప్రకృతి వనరులు పట్టపగలే దోపిడీ చేస్తుంటే ప్రతిపక్ష పార్టీగా మేం చూస్తూ కూర్చోవాలా? ఎమ్మెల్యే శంకర్రావు కుమారుడు కళ్యాణ్ నియోజకవర్గంలో రౌడీ గ్యాంగ్‌ని పెంచిపోషిస్తున్నారు. ఆ గ్యాంగ్‌తో సినీ ఫక్కీలో ప్రజలపై దాడులు, దౌర్జన్యాలు చేయిస్తున్నారు. ఎమ్మెల్యే కుమారుడి ఆగడాలు సీఎంకి, డీజీపీకి కనిపించటం లేదా? కంచేటి సాయికి భద్రత కల్పించాలి, సాయికి ఏం జరిగినా ప్రభుత్వానిదే బాధ్యత అని అచ్చెన్నాయుడ స్పష్టం చేశారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

సంపాదకీయం

# ఓటమిని వెతుక్కుంటూ..!!

*"వినాశ కాలం దాపురించినపుడు బుద్ధి మలినమైపోగా న్యాయం వలె తోచు అన్యాయం హృదయమునందు స్థిరంగా నిలిచిపోవును" !*

మహాభారతంలోని విదురనీతిలో వ్యాసుడు చెప్పిన మాటలివి! జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి నేటివరకూ వ్యవహరించిన, వ్యవహరిస్తున్న తీరు పరిశీలిస్తే విదురనీతిలోని ఈ మాటలు ఎవ్వరికైనా గుర్తుకురాకపోవు. జగన్‌రెడ్డి అధికారపీఠం అధిష్టించడం ఆయన ఘనత కాదు. అనుకూల కాలం పెట్టిన భిక్ష. ఆయన అవినీతి కేసుల్లో ఇరుక్కున్నపుడు - కాళ్లకు బలపం కట్టుకుని రాష్ట్రమంత్రా తిరిగారు తల్లి విజయమ్మ, చెల్లి షర్మిల. తండ్రి వైఎస్సార్‌కు అప్తులుగా మెలిగినవాళ్లు అండగా నిలబడ్డారు.. వైసీపీ అధికారంలోకి వచ్చేవరకు జెండాలు మోస్తూ వచ్చారు కార్యకర్తలు, ఎమ్మెల్యేలు. రాష్ట్ర ప్రజలు సైతం.. టీడీపీపైనా, చంద్రబాబుపైనా నలుదిక్కుల నుంచి సాగించిన విషప్రచారాన్ని.. ఒక్క ఛాన్స్ అంటా రణరంగంలో దీనంగా నిలబడిన జగన్‌ను నమ్మి అధికారం అప్పగించారు.

గద్దెనెక్కిన తరువాత జగన్ అసలు రూపం బయటపడింది. ఆయన రాజకీయ వ్యూహం మారింది. అధికార పీఠంపై కూర్చోవడానికి ఆసరాగా నిలబడ్డ తల్లినీ, చెల్లినీ తరిమేశారు. ఆప్తులుగా వెనుక నిలబడిన అనుభవజ్ఞులను గెంటేశారు. అధికార, ధన వ్యామోహాలు శృతిమించాయి. రాష్ట్రాన్ని దోచుకోవడం, దాచుకోవడమే విజన్‌గా, రాజకీయ ప్రత్యర్థులపై తప్పుడు కేసులు పెట్టి వేధించడమే అజెండాగా పాలన సాగించిన జగన్- ఎన్నికల ముందు కొత్త జగన్నాటకానికి తెరలేపాడు.

అసెంబ్లీ ఎన్నికలు రెండు నెలల దూరంలో ఉన్న తరుణం. ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం ముందే ఎన్నికల శంఖారావం పూరించింది. ఐదేళ్ల పాలనా కాలంలో అధికారపక్షం చేసిందేమిటో చెప్పాలంటూ ప్రశ్నల శరపరంపర సంధిస్తోంది. 'రా.. కదలిరా' సభలతో విపక్షనేత చంద్రబాబు చేస్తున్న ముప్పేట దాడితో అధికార వైసీపీ వెన్నులో వణుకు మొదలైంది. రాష్ట్రమంతా తన వెనకే ఉందన్న భ్రమలో అహంభావి జగన్ చేసిన పాపాలు-పాశుపతాస్త్రాలై వెంటాడటం మొదలైంది. వైసీపీ సంక్షేమ నామజపం చేయటమే తప్ప - రాష్ట్రంలో కోరలు చాచిన క్షామాన్ని కనీసం గుర్తించేందుకు కూడా ఇష్టపడలేదు. ముంచెత్తిన వరదల్లో ప్రజలను, ముఖ్యంగా రైతులను పట్టించుకోలేదు. ఇదే విపక్షానికి అతిపెద్ద ఆయుధమైంది. దానికి తోడు విపక్షనేత చంద్రబాబు సంధించే సామాజిక న్యాయం, నిర్మాణాత్మక అభివృద్ధి, ఉద్యోగాల కల్పన, సంపద సృష్టి, పారిశ్రామికీకరణ, నీటిపారుదల ప్రాజెక్టులు.. ఇలా ఏ ఒక్క ప్రశ్నకు అధికార పక్షం నుంచి, దాన్ని నడిపిస్తున్న జగన్‌నుంచి సమాధానం లేదు. యుద్ధానికి ముందే దాదాపుగా ఓటమిని అంగీకరించేశారు జగన్. నియంత పాలనలో విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు సైతం వైసీపీని మనసుల్లోంచి తుడిచేశారు. వైసీపీ- ఇప్పుడు ప్రాణమున్న విగత జీవి.

ఓటమిని కొద్ది రోజుల ముందే అంగీకరించిన జగన్- దానిని నిజం చేస్తున్నాడు. ఎన్నికల వేళ విపక్షాల ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిన జగన్.. సమస్యను దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నాడు. 6,100 పోస్టులతో డీఎస్సీ నిర్వహణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపటం ఇందులో భాగమే. వైఎస్సార్ చేయూత 4వ విడత నిధుల విడుదలకు ఆమోదం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు రూ. 5వేల కోట్ల నిధులు...ఇవన్నీ ప్రతిపక్షాలను దారి మళ్లించే ప్రయోగాలే. రాష్ట్రాన్ని మరోసారి మోసం చేసే కుటిలయత్నాలే.

ఒక గీత పక్కన పెద్ద గీత గీస్తే- ముందు గీత చిన్నదవుతుంది. అవినీతిలో పెద్దగీతను గీసి...మునుపటి అవినీతి నుంచి విపక్షాల దృష్టి మళ్లించే యత్నం చేస్తున్నాడు. ఇంధనరంగంలో రూ. 22 వేల కోట్ల పెట్టుబడుల సాకుతో 23,550 ఎకరాల భూములను అదనంగా, మొత్తంగా 47 వేలకు పైగా ఎకరాల భూములను అస్మదీయులకు పందేరానికి పెట్టడం జగన్ భయంకర కుట్రలో ప్రధాన భాగం. దిగిపోయేముందు దొరికినంత దోచుకోవడానికి జగన్ చేస్తున్న కుట్రపూరిత ఆలోచన చూస్తుంటే- వినాశకాలం దాపురించినట్లుగానే కనిపిస్తోంది. వేలకోట్ల రూపాయల విలువ చేసే భూములు అస్మదీయుల పేరుతో కొట్టేయడానికి రూపొందించుకున్న పథకంతో తన ఓటమిని చెప్పకనే చెబుతున్నాడు. అయాచితంగా అందిన పదవినుంచి ఎంత ఘనంగా దిగిపోవాలో - తన ఓటమిని తనే రచించుకుంటున్నాడు. బహుశా విపక్షాలు సంధిస్తున్న వేనవేల ప్రశ్నలకు - జగన్ బీరుడు ఇచ్చే ఏకైన సమాధానం... అతని ఓటమి కావొచ్చు. విజయ తీరాలవైపు పయనిస్తున్న విపక్షాలు అధికారపక్ష ఈ అవినీతి కుట్రను ఎలా ఛేదిస్తాయో చూడాలి.

# ఏం ఉద్ధరించటానికి సామాజిక యాత్రలు?

గత ఐదు సంవత్సరాల జగన్మోహన్‌రెడ్డి పాలనలో అత్యధికంగా దగాకు గురైంది పేద బడుగు బలహీన వర్గాలే. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలిచ్చారు. అధికారంలోకివచ్చాక సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అణచివేత ధోరణి అవలంబించారు. కానీ జగన్‌రెడ్డి, రాష్ట్రాన్ని ఐదుగురు రెడ్లకు సామంత రాజులుగా నియమించి పెత్తనం చెలాయిస్తున్నాడు. రాష్ట్రంలో ఎమ్మెల్యేలు, మంత్రులుగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నేతలకు కనీస స్వేచ్ఛ లేదన్నది జగమెరిగిన సత్యం. రాష్ట్రాన్ని ఐదుజోన్లుగా విడగొట్టి, ఐదు మంది సొంత వర్గం నేతలకు పెత్తనం అప్పగించారు. వారి అనుమతి లేనిదే కనీసం ఆ ఎమ్మెల్యే, మంత్రి ఇంట్లో నుండి అడుగు కూడా బయటపెట్టే పరిస్థితి లేదు. ఏపీఐఐసీ,టీటీడీ, ఆర్టీసీ వంటి రాష్ట్ర స్థాయి సంస్థలకు ఛైర్మన్లుగా చంద్రబాబు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను నియమిస్తే ఇప్పుడు సొంత వారితో నింపుకున్నారు.

తెలుగుదేశం ప్రభుత్వహయాంలో బడుగు బలహీనవర్గాల వారి అభ్యున్నతే లక్ష్యంగా పాలన సాగేది. వారికి స్వయం సమృద్ధి పథకాలు అందించారు. ఆర్థికంగా పురోభివృద్ధి సాధించేందుకు తోడ్పాటునిచ్చారు. స్వయం ఉపాధి రుణాలు, చేతి వృత్తి పరికరాలు, విద్యా పరమైన ప్రోత్సాహకాలతో ఆయా కుటుంబాలు నిలదొక్కుకునేందుకు సహకరించారు.

పేదల ఆకలి తీర్చే అన్నక్యాంటీన్లు రద్దు చేశారు. పండుగ కానుకలు, పెళ్లి కానుకలు, బీమా, నిరుద్యోగ భృతి లాంటి పథకాలన్నీ రద్దుచేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అండగా నిలిచే 130 సంక్షేమ పథకాలను ప్రస్తుతం రద్దు చేశారు. రూ.1.14 లక్షల కోట్ల సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించారు. 14లక్షల ఎకరాల అసైన్డ్ భూములు కాజేసేందుకు కుట్రలు చేస్తున్నారు. బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా, ఉద్యోగ నోటిఫికేషన్లు లేకుండా చేసి పేద బడుగువర్గాల యువతను మోసం చేశారు.

మరోవైపు పన్నుల బాదుడు, ధరల మోతతో ఎక్కువ భారం మోసేది పేద బడుగు బలహీనవర్గాలే. పండుగకానుకలు దూరం చేశారు. రేషన్ సరుకుల ధరలు పెంచారు. ఏడు సార్లు విద్యుత్‌ఛార్జీలు పెంచి రూ.57 వేల కోట్ల భారం వేశారు. ఉచితంగా అందే ఇసుక మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకున్నారు. కల్తీమద్యం అమ్ముతూ పేదలఇళ్లు,ఒళ్లుగుల్ల చేస్తున్నారు.ధరలబాదుడుతో ఒక్కో కుటుంబంపై దాదాపు రూ.8లక్షల భారంవేశారు.

బీసీలకు చెందిన రూ.75వేల కోట్ల సబ్ ప్లాన్ నిధుల్ని దారిమళ్లించారు. స్థానిక సంస్థల్లో ఎన్టీఆర్, చంద్రన్న ఇచ్చిన రిజర్వేషన్లను 34% నుండి 24%కి కుదించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులుదూరం చేశారు. బీసీల నుండి 8వేల ఎకరాల అసైన్డ్ భూముల్ని బలవంతంగా లాక్కున్నారు. విదేశీ విద్య, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్‌మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి విద్యా పథకాలు, ఆదరణ లాంటి ఆర్థికాభి వృద్ధిపథకాలు సహా 30బీసీ పథకాలు రద్దుచేశారు. వందలాది మందిని హత్యచేశారు. వేలాది మందిపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారు. తప్పుడు కేసులతో వేధించారు. బీసీ కార్పొరేషన్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. 13బీసీ భవనాలు, 1187 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు నిలిపేశారు. తోట చంద్రయ్య, కంచర్ల జల్లయ్య, అమర్నాథ్‌గౌడ్ లాంటి బీసీ బిడ్డల ప్రాణాలు తీశారు. హంతకులను కనీసం అరెస్టు చేయకుండా కొమ్ము కాశారు.

దళితుల కోసం తెలుగుదేశం అమలు చేసిన 27పథకాలు రద్దుచేశారు. రూ.33 వేల కోట్ల సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లించారు. 50వేల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ నిలిపివేశారు. దళిత మహిళల ఆత్మగౌరవానికి భంగంకలిగించే కేసుల్లో ఏపీ దేశంలోనే నెం.1గా నిలిపారు. మైనార్టీలకు చెందిన 11సంక్షేమ పథకాలను రద్దుచేశారు. మైనార్టీలకు చెందిన రూ.5,400 కోట్ల నిధులు దారి మళ్లించారు. రంజాన్ తోఫా, దుల్హన్, విదేశీ విద్య లాంటి పథకాలు రద్దుచేశారు. మసీదులు, షాధీ ఖానాలు,ఖబరిస్తాన్ నిర్మాణాలు, మరమ్మతులు నిలిపివేశారు. వక్ఫ్ భూములు దోచుకుంటున్నారు. 50 మంది మైనార్టీలపై దాడులుచేశారు. అబ్దుల్ సలాం కుటుంబం, మిస్బా లాంటి మైనార్టీలను వేధించి చంపేశారు.

చంద్రబాబు పరిశ్రమలు తెచ్చి, పెట్టుబడులు రప్పించి యువతకు లక్షలాది ఉద్యోగాలిచ్చారు. జగన్‌రెడ్డి వాలంటీర్ ఉద్యోగాలను చూపుతూ అదే మీ బ్రతుకు అంటూ అవహేళన చేస్తున్నారు. ప్రభుత్వాసుపత్రిలో ప్రసవించిన ప్రతి తల్లీబిడ్డను క్షేమంగా ఇంటికి చేర్చే తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ నిలిపేశారు.

పేదల పిల్లలుచదువుకుని ఉన్నత ఉద్యోగాలు సంపాదించాలని చంద్రబాబు తలిచారు. అందుకోసం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నుండి విదేశీ విద్య తెస్తే జగన్‌రెడ్డి రద్దు చేశారు. మెరుగైన ఉద్యోగాలే లక్ష్యంగా చంద్రబాబు విద్యోన్నతి, స్కిల్ డెవలప్మెంట్, కార్పొరేషన్లు, ఫెడరేషన్ల ద్వారా ఉపాధి కల్పిస్తే జగన్‌రెడ్డి నిలిపివేశారు. పారిశ్రామిక ప్రగతిని పడకేయించారు. సలహాదారులుగా,యూనివర్శిటీ వీసీలుగా చంద్రబాబు బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యమిస్తే.. ప్రస్తుతం మొత్తం సొంతవర్గంతో నింపుకున్నారు. టీడీపీ ఆవిర్భావం తర్వాతే బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు పెరిగాయి. ప్రస్తుతం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఎమ్మెల్యేలకు కనీస గౌరవం కూడా ఇవ్వకుండా సీట్లు రద్దుచేశారు. పొలిటికల్ ట్రాన్స్ ఫర్ చేస్తూ రోడ్డున పడేశారు. చంద్రబాబు గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి పనుల్ని బడుగు బలహీన వర్గాలకు అప్పగించారు. ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సహించారు. కానీ,జగన్‌రెడ్డి కాంట్రాక్టులన్నీ సొంత వర్గానికి కట్టబెట్టి బడుగుల్ని అణగదొక్కాడు.మద్యం కాంట్రాక్టుల్ని విజయసాయిరెడ్డి బంధువులకు చెందిన అదాన్ డిస్టిలరీస్‌కి కట్టబెట్టారు. విద్యుత్ కాంట్రాక్టుల్ని మిథున్ రెడ్డి బినామీ సంస్థలైన ఇండోసోల్, షిరిడి సాయి ఎలక్ట్రికల్స్‌కి ఇచ్చారు. అంబులెన్సులు, తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ లాంటివన్నీ విజయసాయిరెడ్డి అల్లుడి కంపెనీ అరబిందోకి దోచిపెట్టారు. ఉత్తరాంధ్రలో మైనింగ్ లీజుల్ని వై.వి.సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులకు కట్టబెట్టారు.గ్రామస్థాయిలో చేసినపనులకు బిల్లులు చెల్లించకుండా బడుగు బలహీన వర్గాల వారిని వేధిస్తున్నారు. ఇదేనా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలను ఆదుకోవడం? ఇదేనా బడుగు బలహీన వర్గాలను ఉద్ధరించడం? ఇదేనా సామాజిక న్యాయం? ఇందుకేనా సామాజిక బస్సు యాత్రలు?

## కుక్క కాటు... చెప్పు దెబ్బ

**నీలివార్త** "గత ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన ఇళ్లకు జారీచేసింది 'డి' పట్టాలు మాత్రమే. తొలిసారిగా రిజిస్ట్రేషన్ చేసి కన్వేయన్స్ డీడ్స్ ఇస్తున్న సర్కార్ సీఎం జగనదే"



### నిప్పులాంటి నిజం

- చంద్రబాబు ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం పెట్టి పట్టా భూములు కొని భూమిలేని పేదలకు ఎకరం చొప్పున ఇచ్చి కూలీని యజమానిని చేసింది. జగన్‌రెడ్డి భూమి కొనుగోలు పథకం రద్దు చేసి పేదలకు ద్రోహం చేశాడు.
- సెంటు పట్టా పేరుతో భూకుంభకోణం చేసి రూ.7 వేల కోట్ల రూపాయలు లూటీ చేశారు. నివాసయోగ్యం కాని సెంటు పట్టా చేతిలో పెట్టారు.
- ఓటిఎస్‌లో నగదు కట్టండి..ఇళ్లకు రిజిస్ట్రేషన్ పత్రాలు తీసుకెళ్లండి..బ్యాంకుల్లో పెట్టుకొని రుణాలు పొందండి అని గతంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం పేదల వద్ద రూ.500 కోట్లు వసూలు చేసుకుంది. ఆ రిజిస్ట్రేషన్ పత్రాలకు ముఖ్యమైన బ్యాంకులేవీ రుణాలు ఇవ్వలేదు. ఆకారణంగా ఆశపెట్టి పేదల్ని మోసం చేసింది జగన్ ప్రభుత్వం.
- తాజాగా సెంటు పట్టాలకు ఇచ్చిన కన్వేయన్స్ డీడ్‌ల రిజిస్ట్రేషన్ పేరిట మరో మోసం చేసేందుకు ఎన్నికల ముందర జగన్నాటకానికి తెర తీశారు. ముందు చేసిన రిజిస్ట్రేషన్లకే దిక్కు లేదు. మరలా ఈ నాటకం ఎన్నికల కోసం పేదలను ఆశపెట్టి మోసం చేయడమే. గ్రామ సచివాలయాల్లో చేసే రిజిస్ట్రేషన్లకు విలువ లేదని హైకోర్టు తీర్పునిచ్చింది.
- అసైన్‌మెంట్ చట్టాన్ని మార్చి 14 లక్షల ఎకరాల పేదల భూముల్ని వైకాపా గద్దలు కబ్జాచేశాయి.
- ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పేరుతో ప్రతి ఒక్కరి భూములపై హక్కులు జగన్‌రెడ్డి దయాదాక్షిణ్యాలపై ఆధారపడే పరిస్థితి వచ్చింది.
- భూచట్టాలలో మార్పులు చేసి సోలార్ ప్రాజెక్టులు.. తదితరాల పేరుతో జగన్‌రెడ్డి ముఠా లక్షల ఎకరాలు కబ్జా చేస్తున్నారు.
- చంద్రబాబు పేదల భూములకు రక్షణ కల్పిస్తే, జగన్ భక్షిస్తున్నాడు.
- చంద్రన్న పట్టా భూములకు విలువ పెంచితే జగన్ భూముల విలువ పడగొట్టాడు, కబ్జా చేస్తున్నాడు.
- జగన్‌రెడ్డి చెప్పేదొకటి,, చేసేదొకటి - పేదలకు ఆశ పెట్టి మోసం చేయడం ఆయన నైజం.

## మాటకు మాట



**బాబులో అణువణువూ విషమే. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ బృందానికి ఓటమి తప్పదు.**

**- మంత్రి అంబటి రాంబాబు**



*కామన్ మ్యాన్:*

*పగలు చిలక జోస్యాలు చెప్పుకుంటూ, నైటు క్యాబరే డ్యాన్సులేసుకునే నువ్వుకూడా రాజకీయాలు మాట్లాడితే.. రాజకీయాలే సిగ్గుపడుతున్నాయిరా ఉంతా.*

*చంద్రబాబుని కామెంట్ చేస్తే నీస్థాయి పెరిగిపోద్దేంట్రా ఉడతలు పట్టేనాయాలా? ఆకాశంమీదకు ఉమ్మాలని చూస్తే మీ ముఖంమ్మీదే పడుద్ది. అయినా, ఇప్పటి వరకూ మీరు కక్కిన విషాన్ని గరళంలో దాచుకున్న గరళకంఠుడురా బాబు. ఐదేళ్లుగా సహించాడు. ఇకమీకు టైమైపోయిందిరోయ్. భజన బ్యాచుగాళ్లందరికీ ఇక బడితపూజే. బాబు భరోసా, చినబాబు చైతన్యం.. వెరసి స్వేచ్ఛాఊజనం మాంచి కాక మీదున్నారు. రాష్ట్రానికి పట్టిన పైశాచిక జలగను వదిలించ చేసి.. భజనగాళ్ల పంబ రేగ్గొట్టడం ఖాయం. ఎన్నికల తరువాత మీబాసు జగన్తో కలిసి ఇక చిలక జోస్యాలు చెప్పుకోవడమే.*

# చంద్రబాబు జీవితం.. ప్రజల కోసం!

- ప్రజల నుండి ఆయనను దూరం చేయాలని వైసీపీ కుట్రలు
- ఆ కుట్రలో భాగంగానే అక్రమ అరెస్టు
- మీ ప్రేమాభిమానాలే చంద్రబాబుకు శ్రీరామరక్ష
- మహిళలు, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడిన నారా భువనేశ్వరి



దర్శి: రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు తన జీవితాన్ని త్యాగం చేశారని ఆయన సతీమణి భువనేశ్వరి అన్నారు. నిజం గెలవాలి పర్యటనలో భాగంగా ఆమె బుధవారం ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం తూర్పు గంగవరం గ్రామానికి భువనేశ్వరి వెళ్లారు. బాధిత కుటుంబం వద్దకు భువనేశ్వరి పరామర్శకు వెళ్లగా ఆమెకు సంఘీభావం తెలిపేందుకు మహిళలు, కార్యకర్తలు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. వారినుద్దేశించి భువనేశ్వరి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రజల కోసం చంద్రబాబు నిరంతరం తపించేవారన్నారు. ఆయన్ను ప్రజా జీవితానికి దూరం చేయాలని ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం కుట్ర పన్నింది. ఈ కుట్రలో భాగంగానే చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలులో నిర్బంధించారు. ఆయన అక్రమ అరెస్టును తట్టుకోలేక పార్టీ బిడ్డలు మనస్తాపంతో మరణించారు. వారి కుటుంబాలకు ఆర్థికసాయాన్ని బ్యాంకు అకౌంట్ల ద్వారా ఇచ్చే అవకాశం ఉన్నా..నేను వద్దనుకున్నాను. పార్టీ బిడ్డల కుటుంబాలను నేరుగా కలిసి, వారిని ఓదార్చాలనే ఉద్దేశంతో నేరుగా బాధిత కుటుంబాల ఇళ్లకు నేను వచ్చాను. నాకు అడుగడుగునా స్వాగతం పలుకుతున్న మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు చూపుతున్న ప్రేమాభిమానాలకు నా నిండు కృతజ్ఞతలు. టీడీపీ కార్యకర్తలను పార్టీ నుండి ఏ శక్తీ వేరు చేయలేదని నేను ప్రత్యక్షంగా తెలుసుకున్నాను. సమయంతో సంబంధం లేకుండా నాకోసం రోడ్లపై నిలబడుతున్న కార్యకర్తల రుణం తీర్చుకోలేనిది. గతంలో చంద్రబాబు ప్రజల గురించి ఎందుకు ఇంత ఎక్కువ ఆలోచిస్తున్నారు? కుటుంబాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదు? అని అనుకునేదాన్ని. కానీ...ఇప్పుడు ప్రత్యక్షంగా చంద్రబాబుపై ప్రజల్లో ఉన్న ప్రేమాభిమానాలు చూశాక నా అభిప్రాయం తప్పు అని తెలిసింది. చంద్రబాబుపై పార్టీ కార్యకర్తలు చూపించే ప్రేమను కుటుంబ సభ్యులుగా మేము కూడా చూపించలేమేమో అనిపించింది. చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వం అనేక కుట్రలు పన్నుతోంది. వాటన్నింటి నుండి చంద్రబాబును పార్టీ కార్యకర్తలు కాపాడుకోవాలి. ఎవరికి కష్టం వచ్చినా ఒకరికొకరు సాయం చేసుకుంటూ ముందుకు కొనసాగాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు గురించి నాకు ఇక ఏ భయం లేదు. అక్రమ అరెస్టు గురించి కూడా నేను ఇప్పుడు బాధపడడం లేదు. మాకు, చంద్రబాబుకు కార్యకర్తలు ఉన్నారనే ధైర్యం, నమ్మకం నాకు కలిగింది. మీరు మాపై, పార్టీపై చూపిస్తున్న ప్రేమకు ఎప్పుడూ కృతజ్ఞులమే...అని భువనేశ్వరి అన్నారు. నిజం గెలవాలి కార్యక్రమం ద్వారా కార్యకర్తల కుటుంబాలను ఓదార్చి, ఆర్థికంగా ఆదుకుంటున్న భువనేశ్వరిని పార్టీ కార్యకర్తలు అభినందించి, కృతజ్ఞతలు తెలియజేశారు.















# మీకు పార్టీ అండగా ఉంటుంది...అధైర్యపడొద్దు

## కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా - ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయం










ఒంగోలు: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టును తట్టుకోలేక మనస్తాపంతో చనిపోయిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది...అధైర్యపడొద్దని అయన సతీమణి నారా భువనేశ్వరి ధైర్యం చెప్పారు. నిజం గెలవాలి కార్యక్రమాన్ని ఉమ్మడి ప్రకాశం జిల్లా దర్శి, కొండెపి, కందుకూరు నియోజకవర్గాల్లో బుధవారం నిర్వహించారు. ఉదయం ఒంగోలు బృందావనం కన్వెన్షన్ సెంటర్ వద్ద ప్రారంభమైన భువనేశ్వరి మొదటగా నియోజకవర్గ కేంద్రమైన, దర్శి 6వ వార్డులో పార్టీ కార్యకర్త తురిమెళ్ల పరిశుద్ధరావు కుటుంబాన్ని పరామర్శించారు. పరిశుద్ధరావు(45), గత ఏడాది అక్టోబర్ 3వ తేదీన గుండెపోటుతో మృతిచెందారు. పరిశుద్ధరావు భార్య స్వర్ణకుమారి, కుమారులు రాజ్ కుమార్, ప్రకాష్ రాజ్, కుటుంబ సభ్యులను భువనేశ్వరి ఓదార్చి, ధైర్యం చెప్పారు. రూ.3లక్షలు చెక్కు ఇచ్చి ఆర్థికసాయం చేశారు. అనంతరం దర్శి నియోజకవర్గం, ముండ్లమూరు మండలం, సింగన్నపాలెం గ్రామంలో పార్టీ కార్యకర్త బత్తిన హనుమంతరావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. హనుమంతురావు(34), గత ఏడాది అక్టోబర్ 16న గుండెపోటుతో మృతిచెందారు. హనుమంతురావు తల్లిదండ్రులు సుబ్బాయమ్మ, అంజయ్య, అక్కచెల్లెళ్లు అంజిమ్మ, గోవిందమ్మలను భువనేశ్వరి ఓదార్చి, ధైర్యం చెప్పారు. రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం చేశారు. అనంతరం దర్శి నియోజకవర్గం, తాళ్లూరు మండలం, తూర్పు గంగవరం గ్రామంలో పార్టీ కార్యకర్త జంపాల నరసింహారావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. నరసింహారావు(72), గత ఏడాది అక్టోబర్ 20న గుండెపోటుతో మృతిచెందారు. నరసింహారావు భార్య ప్రసన్నలక్ష్మిని భువనేశ్వరి ఓదార్చారు. రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. అనంతరం కొండెపి నియోజకవర్గం, టంగుటూరు మండలం, టంగుటూరు గ్రామంలో పార్టీ కార్యకర్త దుగ్గినేని అరుణ్ కుమార్ కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. అరుణ్ కుమార్(32), గత ఏడాది సెప్టెంబర్ 15న గుండెపోటుతో మృతిచెందారు. అరుణ్ కుమార్ తల్లి సులోచన, ఇతర కుటుంబ సభ్యులను భువనేశ్వరి ఓదార్చి, ధైర్యం చెప్పారు. వారికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థిసాయం చేశారు. అనంతరం కొండెపి నియోజకవర్గం, కొండెపి మండలం, ఉప్పలపాడు గ్రామంలో పార్టీ కార్యకర్త జంగాల అంజయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అంజయ్య(56), గత ఏడాది సెప్టెంబర్ 29న గుండెపోటుతో మృతిచెందారు. అంజయ్య భార్య అజంత, కుమారుడు అన్వేష్ బాబు, ఇతర కుటుంబ సభ్యులను భువనేశ్వరి ఓదార్చి, ధైర్యం చెప్పారు. వారికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. అనంతరం కందుకూరు నియోజకవర్గం, ఉలవపాడు మండలం, టెంకాయచెట్లపాలెం గ్రామంలో పార్టీ కార్యకర్త వాయల సుందరరావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. సుందరరావు(28), గత ఏడాది సెప్టెంబర్ 9న గుండెపోటుతో మృతిచెందారు. సుందరరావు భార్య పద్మజ, కుమారుడు గోవర్ధన్, తల్లిదండ్రులు మంగమ్మ, యూనాది లను ఓదార్చి, ధైర్యం చెప్పారు. సుందరరావు కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థికసాయం అందించారు. అనంతరం కందుకూరు నియోజకవర్గం, ఉలవపాడు మండలం, ఆత్మకూరు గ్రామంలో పార్టీ కార్యకర్త యెందూరి చిన్న కోటయ్య కుటుంబాన్ని పరామర్శించారు. చిన్న కోటయ్య(67), గత ఏడాది సెప్టెంబర్ 24న గుండెపోటుతో మృతిచెందారు. చిన్న కోటయ్య భార్య యలమంద, కుమారులు ప్రభాకర్, చెంచెపాపయ్య, పోలయ్య, సుధాకర్, కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి రూ.3లక్షలు చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. పర్యటన ముగింపు అనంతరం కందుకూరులోని ఆలా వారి కళ్యాణ మండపం వద్ద రాత్రికి భువనేశ్వరి బస చేశారు.





# లాలూచీలు, లాబీయింగుల్లో దిట్ట జగన్‌రెడ్డి

- బెయిల్ కోసం అనిల్, భారతితో సోనియా దగ్గర కాళ్లబేరాలు
- షర్మిల వ్యాఖ్యలతో బయటపడుతున్న వాస్తవాలు
- డబ్బు, అధికారం కోసం జగన్‌రెడ్డి ఎంతకైనా తెగిస్తాడు
- తప్పుడు కేసులతో కాంగ్రెస్ అన్యాయంగా జైలుకు పంపిందన్న జగన్ మాటలన్నీ పచ్చి అబద్ధాలే
- షర్మిల వ్యాఖ్యలపై జగన్‌రెడ్డి, భారతిరెడ్డి తక్షణమే నోరు విప్పాలి
- టీడీపీ నేత బొండా ఉమా విమర్శలు

అమరావతి: జగన్‌రెడ్డి పాపాలు పండాయి కాబట్టే.. అతని చీకటి వ్యవహారాలు బయటకు వస్తున్నాయని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వర రావు అన్నారు. 2019 ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ రెడ్డి అబద్ధాలు, కల్లబొల్లి మాటలతో ప్రజల్ని మోసగించాడన్నారు. టీడీపీ అసత్యప్రచారం చేస్తోందని, తనను కాంగ్రెస్ అన్యాయంగా జైలుకు పంపిందని కట్టుకథలు చెప్పి ప్రజల్ని నమ్మించాడన్నారు. నేడు జగన్ చెల్లి షర్మిల ఒక్కో విషయం బయటపెడుతుండటంతో ఇన్నాళ్లూ దాచిన నిజాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి తనపై ఉన్న అవినీతి కేసుల నుంచి బయటపడటానికి, బెయిల్ కోసం తన భార్య భారతిరెడ్డిని, షర్మిల భర్త బ్రదర్ అనిల్‌కుమార్‌ను, అప్పట్లో కాంగ్రెస్ అధినేత్రిగా ఉన్న సోనియాగాంధీ వద్దకు పంపిన రహస్యం బయటపడిందన్నారు. జగన్ సోదరి షర్మిలే స్వయంగా ఈ విషయం చెప్పిందన్నారు. దీనిపై జగన్‌రెడ్డి దంపతులు ఏం సమాధానం చెబుతారని బొండా ప్రశ్నించారు.

**అప్పట్లో అడ్డగోలుగా బుకాయించారు.**

జగన్‌రెడ్డి ఎలాంటివాడో తెలుగుదేశం పార్టీ అనేక సందర్భాల్లో చెప్పింది. అవినీతి కేసుల నుంచి బయట పడటానికి ఢిల్లీ పెద్దలతో జగన్ జరిపిన వ్యవహారాలు, తెరవెనుక జరిపిన మంత్రాంగాలు సహా అనేక విషయాలు బయటపెడితే,టీడీపీ దుష్ప్రచారం చేస్తోందని వైసీపీ నేతలు ఎదురుదాడికి దిగారు. టీడీపీ నేతలు చెబుతున్న వన్నీ అబద్ధాలంటూ జగన్ సహా వైసీపీ నేతలందరూ అడ్డగోలుగా బుకాయించారు. అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లిన జగన్‌రెడ్డికి న్యాయస్థానాల్లో బెయిల్ రాకపోవడంతో, తన బావ బ్రదర్ అనిల్‌కుమార్, భార్య భారతిని సోనియా గాంధీ వద్దకు పంపించి రాయబారాలు నడిపి బెయిల్ పొందాడన్నది వాస్తవం. ఇదే నిజాన్ని షర్మిల బయటపెట్టింది. షర్మిల చేసిన వ్యాఖ్యలపై జగన్‌రెడ్డి ఏం సమాధానం చెబుతాడని బొండా ప్రశ్నించారు.

**లై డిటెక్టర్ పరీక్షే కరెక్ట్**

ఇవాళ సొంత చెల్లే జగన్‌రెడ్డి గుట్టు బయట పెట్టింది. అధికారంలోకి రాకముందు జగన్‌రెడ్డి చెప్పిన వన్నీ అబద్ధాలని, ప్రజల్ని మోసగించడానికి కట్టుకథలు అల్లాడని ఆయన చెల్లి షర్మిల వ్యాఖ్యలతో తేలిపోయింది. షర్మిల చెప్పేది నిజమో... లేక జగన్‌రెడ్డి చెప్పింది నిజమో తెలియాలంటే తక్షణమే జగన్‌కు లై డిటెక్టర్ పరీక్షలు చేయించాలి. అప్పుడే జగన్ నోటినుంచి అసలైన నిజాలు బయటకు వస్తాయని బొండా అన్నారు.

**భారతిరెడ్డి తక్షణమే నోరువిప్పాలి**

తనపై కాంగ్రెస్‌పార్టీ అన్యాయంగా కేసులు పెట్టిందని, అప్పటి కేంద్రప్రభుత్వం(కాంగ్రెస్ ప్రభుత్వం) తనపై కక్షతో వ్యవహరించిందని, తనపై పెట్టిన కేసుల వెనుక చంద్రబాబు కుట్ర ఉందని జగన్‌రెడ్డి బొంకాడు. ఇప్పటికీ వైసీపీ నేతలు అదే పల్లె వేస్తుంటారు. మరిప్పుడు సొంతచెల్లి షర్మిల చెబుతున్న నిజాలపై జగన్‌రెడ్డి, వైసీపీ బ్యాచ్ ఏం సమాధానం చెబుతారు? తన ఆడపడుచు షర్మిల బయటపెట్టిన నిజాలపై జగన్ భార్య భారతి ఎందుకు నోరువిప్పడం లేదు? జగన్‌రెడ్డి జైల్లో ఉన్నప్పుడు ఆయన భార్య భారతిరెడ్డి, షర్మిల భర్త అనిల్



కుమార్‌ను వెంట బెట్టుకొని సోనియాగాంధీ వద్దకు ఎందుకు వెళ్లింది? ఏం మాట్లాడటానికి వెళ్లిందో భారతిరెడ్డి చెప్పాలి. షర్మిల వ్యాఖ్యలపై భారతిరెడ్డి తక్షణమే నోరువిప్పాలి. బ్రదర్ అనిల్‌కుమార్‌ను వెంటబెట్టుకొని వెళ్లి మరీ సోనియాగాంధీతో తాను మాట్లాడిన వివరాల్ని భారతిరెడ్డి వెంటనే బహిర్గతం చేయాలని బొండా డిమాండ్ చేశారు.

**రూ.4 లక్షల కోట్లు ఎలా వచ్చాయి?**

తొలిసారి ఎంపీగా పోటీచేసేటప్పుడు జగన్‌రెడ్డి తనకున్న ఆస్తి రూ.7 నుంచి రూ.8కోట్లని ఎన్నికల అఫిడవిట్లో చెప్పాడు. రూ.40లక్షల అప్పు ఉందని, ఇంటిని తాకట్టుపెట్టానని కూడా అఫిడవిట్లో చెప్పాడు. అదే జగన్ రెడ్డికి నేడు రూ.4 లక్షల కోట్లు ఎక్కడినుంచి వచ్చాయి? తనతండ్రి రాజశేఖర్‌రెడ్డి అధికారంలో ఉన్న 6ఏళ్లలో జగన్‌రెడ్డి అంతులేని అవినీతికి పాల్పడ్డాడు. సీబీఐ, ఈడీలు జగన్ ను విచారించి రూ.43 వేలకోట్ల అక్రమాస్తులు ఉన్నట్లు తేల్చాయి. దర్యాప్తు సంస్థల లెక్కల ప్రకారం రూ.43 వేలకోట్లు...వాస్తవానికి ఆ మొత్తం విలువ రూ.లక్ష కోట్లకు పైనే. 2019లో తాను అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని, ప్రకృతి వనరుల్ని దోచేసి లక్షలకోట్లు మింగేశాడు. మొత్తంగా రూ.4 లక్షలకోట్ల ప్రజల సొమ్ము బొక్కేశాడని బొండా ఆరోపించారు..

**చెల్లితోపాటు తల్లి కూడా..**

జగన్‌రెడ్డి ఐదేళ్లపాలనలో పేదలుబతకడానికే నానా అవస్థలు పడుతున్నారు. పేద కుటుంబాలు రూపాయి సంపాదించడానికే అష్టకష్టాలు పడుతున్నారు. అలాంటిది జగన్‌రెడ్డి మాత్రం ఏకంగా లక్షల కోట్లు సంపాదించాడు. ఏ వ్యాపారంచేసి ఇంత సొమ్ము సంపాదించాడో జగన్‌రెడ్డి చెప్పాలి.లక్షల కోట్లున్న జగన్‌రెడ్డి పేదవాడా? ప్రజల సొమ్ము బొక్కేసి, రాష్ట్రాన్ని లూటీ చేసిన పెత్తందారు జగన్‌రెడ్డి. సాక్షి పత్రిక తనది కాదు, టీవీ తనది కాదు,నేను పేదవాడిని..అనే కాకమ్మ కబుర్లతో ఎన్నాళ్లు ప్రజల్ని మోసగిస్తావు జగన్‌రెడ్డి? జగన్‌రెడ్డి పాపాలు పండాయి కాబట్టే నేడు అతని చీకటి వ్యవహారాల్ని సొంత చెల్లి షర్మిల బయటపెట్టింది.ఆమెతో పాటు.. త్వరలోనే జగన్ తల్లి కూడా ఆయన బాగోతం ప్రజల ముందు పెడుతుందని బొండా ఉమా తెలిపారు.

## లాబీయింగ్‌లు, లాలూచీల్లో జగన్‌ని కొట్టేవాడే లేడు

లాబీయింగ్‌లు, లాలూచీల్లో జగన్‌రెడ్డిని కొట్టినవాడే లేడు. రూ.2కోట్ల విలువైన చేతిగడియారంతో ఏకంగా న్యాయమూర్తినే దారికి తెచ్చుకునే ప్రయత్నం చేశాడు, ఇప్పటికీ చేస్తున్నాడు. తాను జైలుకెళ్లకుండా ఉండటం కోసం పార్టీ ఎంపీలతో కేంద్రప్రభుత్వంతో, ఢిల్లీ పెద్దలతో లాబీయింగ్ జరుపుతుంటాడు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. విజయసాయిరెడ్డి లాంటి గొప్ప గొప్ప లాబీయిస్టులను జగన్‌రెడ్డి తన పనులు చక్కబెట్టుకోవడానికి, తన అవినీతిని కప్పిపుచ్చడానికి వినియోగిస్తున్నాడు. కేసులకు భయపడి కేంద్రంతో రాజీపడిన జగన్‌రెడ్డి... చివరకు రాష్ట్రప్రయోజనాలు కూడా ఫణంగా పెట్టాడు. అఖరికి సొంత బాబాయ్ హత్యకేసులో దోషుల్ని కాపాడటానికి ఏకంగా సీబీఐ అధికారులపై, తన చేతిలోని పోలీస్ వ్యవస్థతో తప్పుడు కేసులు పెట్టించి బెదిరింపులకు పాల్పడ్డాడు. బాబాయ్ కూతురు సునీత, ఆమె భర్తపై తప్పుడు కేసులు పెట్టించి వారిని భయ భ్రాంతులకు గురిచేశాడని బొండా విమర్శించారు.

## వైసీపీ రెబెల్ ఎమ్మెల్యేలకు నోటీసులు

- 5 లోపు లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలి
- 8న స్పీకర్ ముందు విచారణకు హాజరు కావాలి

అమరావతి: వైసీపీ రెబెల్ ఎమ్మెల్యేలు ఉండవల్లి శ్రీదేవి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రాంనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి శాసనసభ అధికారులు బుధవారం మరోసారి నోటీసులు జారీ చేశారు. ఫిబ్రవరి 5లోపు నోటీసులపై లిఖిత పూర్వకంగా సమాధానం ఇవ్వాలని కోరారు. ఫిబ్రవరి 8వ తేదీ ఉదయం 11 గంటలకు స్పీకర్ ముందు విచారణకు హాజరు కావాలని కూడా పేర్కొన్నారు.

అంతకు ముందు జరిగిన విచారణలో.. స్పీకర్ కార్యాల యం పంపిన సీడీలు, పెన్ డ్రైవ్‌లు ఓపెన్ కావడంలో లేదని రెబెల్ ఎమ్మెల్యేలు చెప్పారని అధికారులు తెలిపారు. దీంతో, వారి పరిశీలన కోసం మళ్లీ పెన్ డ్రైవ్‌లు, సీడీలు పంపుతున్నా మని స్పీకర్ కార్యాలయం పేర్కొంది. ఈ విషయంలో అవసర మైన సాయం కోసం శాసనసభ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించింది. ఈ మేరకు స్పీకర్ కార్యాలయం నోటీసులు జారీ చేసింది. కాగా, జనవరి 29న స్పీకర్ తమ్మినేని సీతారాం ముందు రెబెల్ ఎమ్మెల్యేలు విచారణకు హాజరయ్యారు. తాజా నోటీ సుల ప్రకారం, స్పీకర్ వారిని ఫిబ్రవరి 8న ఒకేసారి విచారించ నున్నారు. ఈ నలుగురు ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌కు వైసీపీ చీఫ్ విప్ ప్రసాదరాజు ఫిర్యాదుచేసిన విషయం తెలిసిందే.

## కంటైనర్ టెర్మినల్ కోసం ఉద్యమాలకు సిద్ధం

- అఖిలపక్షం ధర్నాలో సోమిరెడ్డి స్పష్టీకరణ
- నెల్లూరు జిల్లాకు మిగిలేది బొగ్గు, బూడిదే అని ఆగ్రహం

నెల్లూరు: కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్‌ను కాపాడుకునేందుకు వామపక్షాలు, ఇతర పార్టీ నాయకులతో కలిసి ఎంతటి ఉద్యమానికైనా సిద్ధమని, అన్ని పార్టీలతో కలిసి కంటైనర్ టెర్మినల్‌ను కాపాడుకుంటామని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. కృష్ణపట్నం నుంచి కంటైనర్ పోర్టు తరలిపోతే ఏపీకి ఆర్థికంగా నష్టం తప్పదన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు కృష్ణపట్నం పోర్టు విలువైన సంపద అని పేర్కొన్నారు. పోర్టు తరలిపోతే నెల్లూరు జిల్లాకు బొగ్గు, బూడిదే మిగులుతుందని వ్యాఖ్యానించారు. త్వరలో అఖిలపక్షం నేతలతో కలిసి కృష్ణపట్నం పోర్టును సందర్శిస్తామని సోమిరెడ్డి వెల్లడించారు. పోర్టు తరలిపోకుండా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణపట్నం నుంచి కంటైనయిర్ పోర్టును తరలించవద్దంటూ బుధవారం నెల్లూరు కలెక్టరేట్ వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈధర్నాలో టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూకంటైనర్ టర్మినల్ విషయంలో ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేశారు.పరిశ్రమలు తరలిపోతున్నా, వేల మంది ఉద్యోగులు పొట్ట చేతపట్టు కొని రోడ్డున పడుతున్నా, ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. కంటైనయిర్ పోర్టుకు కాపాడుకునేందుకు బీజేపీ, సీపీఐ, సీపీఎం, జనసేన పార్టీలతో కలిసి పోరాడతామన్నారు.

**వాస్తవాలు దాస్తున్న పోర్టు సీఈఓ**

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చెప్పినట్లుగానే కృష్ణపట్నం పోర్టు సీఈఓ జీజే రావు మాట్లాడుతున్నారు. వాస్తవాలు ఎందుకు దాస్తున్నారో ఉద్యోగులకు సీఈఓ సమాధానం చెప్పాలి.దేశంలోనే అత్యుత్తమ పది పోర్టుల్లో ఒకటైన కృష్ణపట్నం సీఈఓ జీజేరావు మంత్రి కాకాణి మాటల విని నిజాలు దాచిపెట్టి మాట్లాడడం సిగ్గుచేటు. కంటైనర్ టెర్మినల్ తరలింపుతో రాష్ట్రానికి పన్నుల రూపేణా వచ్చే ఆదాయం నష్టపోతున్నా సీఎం జగన్ పట్టించుకోరా అని సోమిరెడ్డి మండిపడ్డారు.



**అవసరమైతే టోల్‌గేట్ ధ్వంసం**

కంటైనయిర్ పోర్టు తరలింపుతో రోడ్డున పడే పదివేల కుటుంబాలకు, 2వేల మంది ఉద్యోగులకు సీఈవో భరోసాఇవ్వగలరా అని ప్రశ్నించారు. వేలాదిమందికి ఉపాధినిచ్చే కంటైనర్ టెర్మినల్ మూసివేసి, రాష్ట్ర ఆదాయానికి గండి కొడదామని చూస్తే ఊరుకోం. పోర్టులో అడ్డగోలుగా రుసుములు కట్టించుకుంటున్న టోల్ గేట్‌ను అవసరమైతే ధ్వంసం చేస్తాం. బొగ్గు,బూడిద కంటైనర్లతో ముత్తుకూరు కాలుష్యంతో దెబ్బతింటోందని ఆగ్రహంవ్యక్తం చేసిన సోమిరెడ్డి. రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనం,స్థానిక మంత్రి కాకాణి అవినీతితో పోర్టు పూర్తిగా ఉనికిని కోల్పోనుంది. ఇప్పటికే పోర్టును మూసేస్తున్నట్లు ఆన్‌లైన్ సందేశాలను పోర్టు యాజమాన్యం పంపించిందని మీడియా ముందు ఆధారాలు సోమిరెడ్డి బయటపెట్టారు.

**చేతకాని వాళ్ల లాగా కనిపిస్తున్నామా**

పోర్టు మూతపడితే రాష్ట్రం ఆదాయాన్ని కోల్పోతుంది. సీఎం జగన్ తీరుతో కంటైనర్ రవాణా ద్వారా వచ్చేఆదాయంలో సుమారు రూ.850 కోట్లు రాష్ట్రం నష్టపోవాల్సిన దుస్థితి నెలకొంది. దీన్ని అవకాశంగా చేసుకుని కంటైనర్ టెర్మినల్‌ను బల్క్ కార్గోకు వినియోగించుకోవాలని అదానీ సంస్థ భావిస్తోంది. పోర్టుకోసం భూములిచ్చిన రైతులకు బూడిద మిగులుతుంది.

ఇంత అన్యాయం జరుగుతున్నా చూస్తూ ఉండడానికి ఆంధ్ర వాళ్ళు ముఖ్యంగా నెల్లూరు వాళ్లు అంతచేతకాని వాళ్ల లాగా కనిపిస్తున్నారా అని సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ఎన్ఆర్ఐలకు పిలుపునిచ్చిన టీడీపీ నేతలు
- ఐర్లాండ్ టీడీపీ ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహక సమావేశం
- ఆన్‌లైన్ ద్వారా ప్రసంగించిన చింతకాయల విజయ్, వంగలపూడి అనిత



[illegible]

**అన్నగారిపై ప్రవాసీయులు చూపిస్తున్న ప్రేమ, గౌరవం అద్భుతం: వంగలపూడి అనిత**

[illegible]

**వచ్చే ఎన్నికల్లో వార్ వన్ సైడ్ కావడం ఖాయం: ఐర్లాండ్ ఎన్ఆర్ఐ టీడీపీ నేత కిషోర్ బాబు**

[illegible]



## ఏడుగురితో వైసీపీ ఐదో జాబితా విడుదల

- అరకు అసెంబ్లీ ఇంఛార్జ్ మళ్లీ మార్పు
- గురుమూర్తి తిరుపతి ఎంపీ స్థానానికి తిరుగుటపా

[illegible]

## రైతుల దగ్గిర దోచిన ధాన్యం సొమ్ములో 35 వేల కోట్లు తాడేపల్లి ఖజానాకు చేరాయి

**మండిపడ్డ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



[illegible]

## జార్ఖండ్ కొత్త సీఎంగా చంపై సోరెన్

**ఈడీ అరెస్ట్ నేపథ్యంలో హేమంత్ సోరెన్ రాజీనామా**

[illegible]

## జగన్‌రెడ్డి పాలనలో గిరిజనులకు అన్యాయం: దారునాయక్

[illegible]

# దిగిపోయే ముందు

# భారీ భూదోపిడీకి జగన్ స్కెచ్

- సోలార్ ప్రాజెక్టులకు అదనంగా 23,550 ఎకరాల భూ పందేరం
- రూ.2,350 కోట్ల కుంభకోణానికి పాల్పడిన జగన్ రెడ్డి
- పెట్టుబడుల ముసుగులో వేలాది ఎకరాల భూములు కొట్టేసే కుట్ర
- గతంలో మెగావాట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి 3 ఎకరాలు కేటాయింపు, ఇప్పుడు ఏకంగా 6 ఎకరాలకు పెంపు
- లీజు నిబంధనను మార్చి, భూమి కొనుగోలు చేసే వెసులుబాటు ఎందుకు?
- అడ్డగోలు భూ కేటాయింపులపై మంత్రి పెద్దిరెడ్డి సమాధానం చెప్పాలి
- ధ్వజమెత్తిన టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి

[illegible]

### జగన్ రెడ్డి ప్రతి ప్రతి అడుగులోనూ అవినీతే

[illegible]

### కమీషన్ల రూపంలో మంత్రి పెద్దిరెడ్డి ఎంత ముంగాలో చెప్పాలి

[illegible]

### అదనపు భూ కేటాయింపులు ఎందుకు?

[illegible]



[illegible]

### పెద్దిరెడ్డి నోరు విప్పాలి

[illegible]

### పునఃసమీక్షించి, రద్దు చేస్తాం

[illegible]

# కోనసీమ అల్లర్లలో కేసులు ఎత్తివేతపై హైకోర్టు అభ్యంతరం

[illegible]

### పేరు మార్పుపై హింసాకాండ..

[illegible]

# నియంతృత్వపాలన సాగిస్తున్న వైసీపీకి చరమగీతం పాడుదాం

- వైసీపీ పాలనలో స్వేచ్ఛగా బతకలేని స్థితికి చేరుకున్న ప్రజలు
- జగన్ సర్కార్‌కు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధమైన రాష్ట్రప్రజలు
- రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సాగిన చంద్రబాబు పరిపాలన
- ప్రజాధరణతో రానున్న ఎన్నికల్లో అత్యధిక సీట్ల మెజార్టీతో గెలవనున్న టీడీపీ
- నెల్లూరు 51వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీకి అనూహ్యస్పందన
- ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కదలిన మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



**నెల్లూరు (చైతన్యరథం):** వైసీపీ నియంతృత్వపాలనతో ప్రజల్లో వ్యతిరేకత మొదలైం దని... ఇప్పుడు ప్రజలంతా గతంలో టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తు చేసుకుంటూ... చంద్రబాబు పరిపాలనే మేలని అనుకుంటున్నారని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. బుధవారం నెల్లూరు నియోజకవర్గ పరిధిలోని 51వ డివిజన్‌లో రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి ఆయన పర్యటించారు. కనకమహల్ సెంటర్ నుండి బోసుబొమ్మ వరకు ఉన్న ప్రతి దుకాణానికి, ఇంటికి వెళ్లిన వారు టీడీపీ మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేస్తూ... ఈ దఫా టీడీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. డివిజన్‌కు విచ్చేసిన నారాయణకు టీడీపీ శ్రేణులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. శాలువాలు, పూలమాలలతో సన్మానిస్తూ అడుగడుగునా పూలవర్షం కురిపించారు. నారాయణ ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ జనరల్‌గా నేత ప్రజల వద్దకు వెళ్లి నమస్కారం పెట్టి ఓటును అభ్యర్థిస్తారని, కానీ నెల్లూరు నగర నియోజకవర్గపరిధిలో అలా లేదని, బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తాము ప్రజల వద్దకు వెళుతుంటే వారే తమ వద్దకు వచ్చి భరోసా ఇస్తున్నారని తెలిపారు. ఎందుకు సార్ మీరు తిరగడం ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీయే ఈ దఫా వస్తుందని, మిమ్మల్నే గెలిపించుకుంటామని మాకే ధైర్యం చెబుతున్నారన్నారు. నగర నియోజకవర్గ పరిధిలో వైసీపీ నేతల అరాచకాలు, వారి ఒత్తిడితో అధికారుల తీరు ఘోరంగా ఉందని తెలిపారు. వ్యాపారాలు, దుకాణాలు నిర్వహించుకోవా లంటేనే వారి వల్ల ఇబ్బందులు పడుతున్నారని మండి పడ్డారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టడం దౌర్భాగ్యమన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో పరిపాలన సాగాలే గానీ అరాచక పాలన కొనసాగించాలనుకుంటే ప్రజలు సరైన సమయంలో తగిన విధంగా బుద్ధి చెబుతారని చురకలంటించారు. వైసీపీ నియంతృత్వపాలనతో ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. ఈ సమయంలో గతంలో టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటూ... చంద్రబాబు పరిపాలనే మేలని అనుకుంటు న్నారని చెప్పారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సాగిన చంద్రబాబు పరిపాలన సాగించారని గుర్తు చేశారు. ప్రజాధరణతో ఖచ్చితంగా రానున్న ఎన్నికల్లో అత్యధిక సీట్ల మెజార్టీతో టీడీపీ ప్రభుత్వం ఏర్పడుతుందని, అప్పుడు ప్రజలందరికీ చంద్రబాబు సారధ్యంలో సుపరిపాలన అందజేస్తామని నారాయణ ప్రజలకు భరోసా ఇచ్చారు. అనంతరం రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నగరంలో పర్యటిస్తున్నప్పుడు అనూహ్యమైన స్పందన ప్రజల నుంచి వస్తుందన్నారు. టీడీపీ హయాంలో నారాయణ మంత్రిగా ఉన్న సమయంలో అనునిత్యం ప్రజల కోసం కష్టపడ్డారన్నారు. ఈ పనితనమే నేడు ఆయన ఎక్కడికి వెళ్లినా విశేషంగా ప్రజలు స్వాగతం పలుకుతున్నారని, ఈ సారి మీరే రావాలని సార్ అంటూ ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. అభివృద్ధిని మరచిన వైసీపీ నెల్లూరులో చేసిందేమీలేదని తెలిపారు. ఉదయం లేస్తే సాయంత్రం వరకు ఇష్టప్రకారం మాట్లాడే ఎమ్మెల్యేకు నగరంలో సీటే లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన రా కదలిరా సభకు చంద్రబాబు విచ్చేస్తే విశేషంగా అభిమానులు తరలివచ్చారని చెప్పారు. ప్రస్తుతం నారాయణపై పోటీ చేసే అభ్యర్థి కోసం వైసీపీ అధిష్టానం ఆలోచిస్తుందని తెలిపారు. ఖచ్చితంగా 50 వేలకు పైబడి మెజార్టీ రానున్న ఎన్నికల్లో మాజీ మంత్రి నారాయణకు వస్తుందని కోటంరెడ్డి ఘంటాపథంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి, 51వ డివిజన్ క్లస్టర్ ప్రశాంత్, యూనిట్ ఇంచార్జి వాసు, డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్, ఖయ్యుమ్, రాజేష్ సందేష్, బున్ని, భాస్కర్ ,సీనియర్ న్యాయవాది నన్నే సాహెబ్, మరియు 51 డివిజన్ టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైలవరంలో 558 రోజులుగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్



- పేదలకు పట్టెడు అన్నం పెట్టడమే టీడీపీ లక్ష్యం : దేవినేని ఉమామహేశ్వరరావు
- క్యాంటీన్‌కు రూ. లక్ష అందించిన జిమ్ బ్రిక్స్ అధినేత మద్దారపు సాంబశివరావుకు అభినందనలు

**మైలవరం (చైతన్యరథం):** పేదవాడికి పట్టెడు అన్నం పెట్టడమే టీడీపీ లక్ష్యమని, పేదల ఆకలి తీర్చడం కోసం నాడు టీడీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను జగన్ రద్దు చేసి పేదవాడి కడుపుకొట్టారని టీడీపీ నేత, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. పేదలకు నాణ్యమైన భోజనం అందించాలన్న సంకల్పంతో మైలవరంలో దాతల సహకారంతో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని, గత 558 రోజులు క్యాంటీన్ విజయవంతం కొనసాగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతిరోజు వందల మందికి భోజనం అందిస్తున్నామని, అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది అని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెంకు చెందిన జిమ్ బ్రిక్స్ అధినేత మద్దాల సాంబశివరావు, శేషు వెంకటేశ్వరరావు, గరికపాటి శివ నాగేశ్వరరావు తదితరులు అన్న క్యాంటీన్ నిర్వహణకు రూ. 1 లక్ష విరాళం ఇవ్వడం అభినందనీయమన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్ భవనాలను మూలన పెట్టి లిక్కర్ షాపులుగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మైలవరంలో నిర్వహిస్తున్న అన్నక్యాంటీన్‌ను తొలగించాలని ప్రయత్నించారని, పేదవాడి ఆకలి తీరుస్తుంటే అధికార పార్టీ నేతలకు కడుపు మంటగా ఉందా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మండలానికో అన్నక్యాంటీన్ నిర్వహిస్తామని దేవినేని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రంగినేని నరేంద్రబాబు, తొటి ముటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ సహకారంతో 80 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

- స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు అందిస్తున్న నారా లోకేష్
- శిక్షణ పొందిన "43"వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ
- కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేసిన నియోజకవర్గ తెలుగు మహిళలు



**మంగళగిరి (చైతన్యరథం):** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలాల్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్ లో నియోజకవర్గ తెలుగు మహిళలు బుధవారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 43వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 80 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపాధి కోసం కృషి చేస్తున్న నారా లోకేష్ కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు అరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ మహిళలందరూ ఏకమై నారా లోకేష్ ను భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. మహిళలను శక్తివంతులుగా చేయడానికి టీడీపీ హయంలో చంద్రబాబు ఎన్నో పథకాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. మహిళ పేరు మీదనే ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం, భూమి కొనుగోలును టీడీపీ హయాంలోనే చేపట్టినట్లు తెలిపారు. చంద్రన్న పాలనలోనే మహిళా విప్లవం సాధ్యమవుతుందన్నారు. మహిళా శక్తిని మహాశక్తిగా చేయాలని, పేదవారిని ధనికులుగా చేయాలనే దృఢ సంకల్పంతోనే చంద్రబాబు మినీ మేనిఫెస్టో ప్రకటించారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, అమ్మకు వందనం కింద రూ.15వేలు, ఇంట్లోని మహిళలందరికి నెలకు రూ.1500 చొప్పున ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు నియోజకవర్గంలోని పేదలందరికీ 20 వేల ఇళ్లు, అసైన్డ్ మరియు ఇతర ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న పేదల ఇళ్లను రెగ్యులరైజ్ చేయడం జరుగుతుందన్నారు.

## వచ్చే ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు రాకుండా ఓడించాలి

- నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చిన కందుల నారాయణరెడ్డి



**మార్కాపురం (చైతన్యరథం):** నీతి నిజాయితికి టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు మారుపేరుగా నిలుస్తారని అలాంటి వ్యక్తిపై వైసీపీ ప్రభుత్వం కక్షగట్టి అక్రమ కేసులు బనాయించి పైశాచిక ఆనందం పొందుతున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కందుల నారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని కాబట్టే ప్రజలతో పాటు చంద్రబాబుతో ఆటలాడుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు డిపాజిట్లు కూడా ఇవ్వకుండా ఓడించాలని నారాయణరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం బాబు ష్యూరిట- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పొదిలి పట్టణంలోని 15,16 వార్డులలో నిర్వహించిన కార్యక్రమంలో తనయుడు విఘ్నేష్ రెడ్డితో కలిసి నారాయణరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ- జనసేన కూటమి విజయం సాధించడం ఖాయమన్నారు.

# రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం చేసిన జగన్‌రెడ్డి

- అవినీతికి, దుర్మార్గానికి కేరాఫ్ అడ్రస్ వైసీపీ ప్రభుత్వం
- అరాచకాన్ని ప్రశ్నిస్తే వారిపై తప్పుడు కేసులు
- ప్రజలు ఎమ్మెల్యేలను కాదు ... ముఖ్యమంత్రినే మార్చాలనుకుంటున్నారు
- రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి




రాజమండ్రి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో పాలన అస్తవ్యస్తమైందని రాష్ట్రంలో భయంకరమైన వాతావరణాన్ని సృష్టిస్తూ అన్ని వ్యవస్థలను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ అవినీతికి,దుర్మార్గానికి కేరాఫ్ అడ్రస్‌గా వైసీపీ ప్రభుత్వం మారిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమండ్రి ఎమ్మెల్యే గోరంట్ల నివాసం నందు నిర్వహించిన పాత్రికా సమావేశంలో గోరంట్ల మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ చట్టాన్ని, న్యాయాన్ని పట్టించుకోకుండా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి దుర్మార్గానికి పాల్పడుతున్నాడని, తన అరాచకాన్ని ప్రశ్నిస్తే ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెడుతూ దాడులు చేస్తున్నారని, జగన్మోహన్ రెడ్డికి తన ఓటమి ఖరారు అయిందని ముందే తెలిసిందని దానివల్లే ఎమ్మెల్యేలను ఇష్టం వచ్చినట్లు స్థాన చలనం చేస్తున్నాడని ప్రజలు ఎమ్మెల్యేలను కాదు ముఖ్యమంత్రిని మార్చాలనుకుంటున్నారని గోరంట్ల అన్నారు.

రాష్ట్రంలో బలహీన వర్గాల వారికి జగన్ తీవ్ర అన్యాయం చేశారని,తన ఎన్నికల పాదయాత్రలు నా ఎస్సీలు, నా ఎస్టీలు అని చెప్పిన జగన్ అధికారం చేపట్టాక సుమారు 27 దళిత పథకాలను రద్దు చేశారని,ఒక పక్క పెరిగిన నిత్యవసరాలతో ప్రజలు సతమతమవుతుంటే వైసీపీ నాయకులు ఇసుక దోపిడీలో, మైనింగ్ మాఫియాలో తలమునకలయ్యారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక సుప్రీంకోర్టులో కూడా జగన్ ప్రభుత్వానికి చెంప దెబ్బ తగిలిందని చంద్రబాబు నాయుడు ముందస్తు బెయిల్ ను రద్దు చేయాలని వేసిన పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టి వేసిందని,అధికార గర్వంతో ప్రతిపక్షా నేతలపై తప్పుడు కేసులు పెట్టడం సరికాదని సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలకు వైసిపి నాయకులు సిగ్గుపడాలని రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆలోచనలో మార్పు వచ్చిందని రాష్ట్రం బాగుండాలంటే, వారి పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే టీడీపీ ప్రభుత్వం రావాలని వారు అనుకుంటున్నారని గోరంట్ల అన్నారు. ఇక రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో జరిగిన చంద్రబాబు నాయుడు రా కదిలి రా బహిరంగ సభకు వేలాదిమందిగా ప్రజలు తరలివచ్చారని, ఆ జనసంద్రోహాన్ని చూసి మతిభ్రమించి వైసిపి నాయకులు మాట్లాడుతున్నారని సభలో వైసీపీ నాయకుల కోసం చంద్రబాబు మాట్లాడిన మాటలు నిజం కాదా అని గోరంట్ల ప్రశ్నించారు. రాజమండ్రి నగరంలో అధికారులు సుందరీకరణ కోసం కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని ఖర్చు పెడుతున్నారని కానీ వారికి రాజమండ్రి నగరంలో చాలా చోట్ల కాలవలు,రోడ్లు నిర్మించాలని వారికి గుర్తు రావడంలేదని, రాజమండ్రి ఎంపీ భరత్ తానే రాజమండ్రిని అభివృద్ధి చేశారని చెప్పుకుంటుంటే హాస్యాస్పదంగా ఉందని, ఎంపీగా మిగిలిన ఆరు నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి ఒక్క రాజమండ్రికే ఎంపీగా వ్యవహరిస్తున్నారని, అసలు రాజమండ్రి చరిత్ర ఎంపీ భరత్‌కు తెలుసా అని ప్రశ్నించారు. అంతేకాకుండా వైసీపీ ప్రభుత్వంలో రాజమండ్రిలో ఏమి అభివృద్ధి చేసారో గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఏమి అభివృద్ధి చేశారో చర్చించే దమ్ము ఎంపీ భరత్‌కు ఉందా అని గోరంట్ల సవాల్ విసిరారు. ఇక చెల్లిబోయిన వేణు, జక్కంపూడి రాజా ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియాలని రాజనగరం నియోజకవర్గంలో కొండలను, ఇసుకలను మాయం చేశారని, ఒక కొత్తగా వచ్చిన వారు ఓట్లు కోసం కులం పేరుతో మతం పేరుతో,ఓట్లు అడగడానికి వస్తున్నారని అలాంటి వారిని ప్రజలు నమ్మరని వారు తెలుసుకోవాలని గోరంట్ల అన్నారు.

# చంద్రబాబు విమర్శించే స్థాయి వైసీపీ ప్రభుత్వానికి లేదు

- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మొహమ్మద్ నసీర్



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు చేపట్టిన రా.. కదిలిరా... సభలకు ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోందని ఇది చూసి వైసీపీ వెన్నులో వణుకు మొదలై పచ్చిపట్టినట్లు ప్రవర్తిస్తున్నారని, గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ నేత, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మొహమ్మద్ నసీర్ వ్యాఖ్యానించారు. చంద్రబాబును విమర్శించే స్థాయి వైసీపీ ఏ ఒక్క నాయకుడికి లేదని అన్నారు. మంగళవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇన్నాళ్లు వైనాట్ 175 అంటూ పదే పదే హడావిడి చేసిన జగన్... ప్రజల్లో తిరుగుబాటు రావడంతో సంతోషంగా దిగిపోతా అంటూ వ్యాఖ్యానిస్తూ అస్త్రసన్యాసం చేస్తున్నారని అన్నారు.

ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని దీనికి ఎవరూ బాధ్యత వహిస్తారు? అని ప్రశ్నించారు. గత ఐదేళ్లుగా దోచుకున్న డబ్బుతో రాష్ట్రవ్యాప్తంగా సిద్ధం అంటూ పెద్దపెద్ద పోస్టర్లు అతికించి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నాడని అన్నారు. జగన్ అండ చూసుకుని రాష్ట్రంలో వైసీపీ నేతలు పంచభూతాలను దోచుకుంటున్నారని నసీర్ మండిపడ్డారు. గుంటూరు నగరాన్ని వైసీపీ నేతలు గంజాయికి కేరాఫ్ అడ్రస్ గా మార్చేశారని, గుంటూరు తూర్పులో ముస్తఫా అక్రమాలకు తాము త్వరలోనే చెక్ పెట్టబోతున్నామని అన్నారు. వైసీపీ పాలన పట్ల ప్రజలు విసిగిపోయారని వచ్చే ఎన్నికల్లో టీడీపీ- జనసేన కూటమి విజయంసాధించడం ఖాయమని నసీర్ పేర్కొన్నారు.

# ప్రజా భూ హక్కుల చట్టం 2022 ను రద్దుచేయాలి




- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ మంత్రి నెట్టెం రఘురామ్
- ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవోను తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తాం

విజయవాడ (చైతన్యరథం): భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని, జీవో నెం.512ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గత 45 రోజులుగా దీక్ష చేపడుతున్న న్యాయవాదులకు ఉమ్మడి కృష్ణా జిల్లా టీడీపీ నేతలు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ప్రజా వ్యతిరేక ఆంధ్రప్రదేశ్ భూ హక్కుల చట్టం-2022 ను రద్దు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. న్యాయవాదులు చేపట్టిన దీక్షకు ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ తదితరులు తమ సంఘీభాన్ని తెలియజేసి టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ... ప్రజా వ్యతిరేక చీకటి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలంటూ పెద్దఎత్తున ప్రతిఒక్కరూ నినదించాలన్నారు. నకిలీ రికార్డులను తయారు చేయించుకొని భూములను ఆక్రమించుకునే కబ్జాదారులకు చట్టం చుట్టంగా ఉపయోగపడుతుందని అన్నారు. రాజ్యాంగ విరుద్ధమైన ఏపీ భూహక్కుల చట్టం ద్వారా సత్వర న్యాయం అందిస్తా మనడం అవివేకమన్నారు.

ఇప్పటికే భూలావాదేవీల విషయంలో రెవెన్యూ అధికారులు చేస్తున్న చట్ట వ్యతి రేక చర్యల వల్ల న్యాయస్థానాల్లో భూ వివాదాల కేసు లు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. అలాంటి అధి కారుల చేతుల్లో ఆస్తులపై హక్కులు, వారసుల నిర్ధా రణ వంటి హక్కులను పెట్టడం ద్వారా న్యాయం కోసం న్యాయస్థానాలకు వెళ్లే వెసులుబాటును ప్రజలకు లేకుండా చేయడమే కాకుండా రాజ్యాంగం కల్పించిన హక్కును హరించడమేనని నెట్టెం రఘురామ్ మండిపడ్డారు. మరో రెండు నెలల అనంతరం ఏర్పడబోయే టీడీపీ - జనసేన ప్రజాప్రభుత్వంలో ఈ చట్టాన్ని రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉంగుటూరులో జయహో బీసీ కార్యక్రమం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గం,ఉంగుటూరు మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జయహో బీసీ కార్యక్రమానికి ముఖ్య అతిధి గన్నవరం నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి యార్లగడ్డ వెంకటరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొద్దు వేణుగోపాలరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీలు,బీసీలు అంటేనే తెలుగుదేశం పార్టీ అని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34% రిజర్వేషన్ కల్పించిన అన్న ఎన్టీఆర్ బీసీలకు రాజ్యాధికరాన్ని కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీది అని తెలియజేశారు. దాన్ని అమలు దిశగా జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఎంతో మంది ముఖ్యమైన బీసీ నాయకులకి ఉన్నత పదవులను ఇవ్వడమే కాకుండా బీసీలను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారని అన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం బీసీలను అడుగడుగునా అణగదొక్కుతునారని , 75 వేల కోట్లు సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించి బీసీలకు తీవ్ర అన్యాయం చేసింది ఈ జగన్ ప్రభుత్వం అని అన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం బీసీల పై దాడులకు పాల్పడుతూ అనేక బీసీ నాయకులను పొట్టన పెట్టుకుంది అని అందుకే తెలుగుదేశంపార్టీ బీసీలకు అతి ప్రధానమైన బీసీ రక్షణ చట్టం మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, బీసీలందరూ స్వాగతిస్తున్నారని, ఈ జగన్మోహన్ బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఈ ప్రభుత్వాన్ని గద్దెదించాలని వేణుగోపాలరావు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి బచ్చుల సుబ్రమణ్యం(బోస్), దొంతు చిన్నా,బత్తిన దాస్, టీడీపీ పార్టీ బిసి నాయకులు కార్యకర్తలు మహిళలు,జనసేన నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమాన్ని ప్రజల్లోకి వెళ్లడంపై నాయకులకు దిశా నిర్దేశం

- నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట (చైతన్యరథం): మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో నరసరావుపేట మండలం తెలుగుదేశం నాయకులకు "బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకుపోవడం పై అవగాహన సదస్సును నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు,రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను, "బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ" పేరిట ప్రజలలోకి విస్తృతంగా తీసుకుపోవాలని తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని డా.చదలవాడ అరవింద బాబు నాయకులకు దిశా నిర్దేశం చేశారు.కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరిని తెలుగుదేశం పార్టీ గుర్తు పెట్టుకుంటుందని టీడీపీ అధికారంలోకి వచ్చాక పార్టీ కోసం అంకితభావంతో పని చేసిన ప్రతి ఒక్కరిని పదవులతో గౌరవిస్తామన్నారు. క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్- చార్జీలు ఎన్నికలకు సిద్ధం కావాలని దొంగ ఓట్ల తొలగింపుకు,కొత్త ఓట్ల చేర్పు ప్రక్రియను వేగవంతం చేయాలని డా.చదలవాడ అరవింద బాబు పిలుపు నిచ్చారు.రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆంధ్ర రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలని గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త వ్యూహకర్తలుగా తయ్యారు కావాలన్నారు.

# పేదరికాన్ని పారద్రోలుతున్నాం

**గత పదేళ్లలో 25 కోట్ల మందికి విముక్తి**
**పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**న్యూఢిల్లీ:** [illegible]



[illegible]

## ఈడీ అధికారులపై కేసు పెట్టిన మాజీ సీఎం సోరెన్



**రాంచీ:** [illegible]

## ఐదోసారి కేజ్రీవాల్‌కు ఈడీ సమన్లు



**న్యూఢిల్లీ:** [illegible]

## చైనా సైనికులకు ఎదురొడ్డి నిలిచిన గొర్రెల కాపరులు

### - వీడియో వైరల్, నెటిజన్ల ప్రశంసలు



**శ్రీనగర్:** [illegible]

## రాహుల్ గాంధీ ప్రయాణిస్తున్న కారు అద్దం ధ్వంసం

### - రాళ్లదాడి జరిగిందన్న కాంగ్రెస్



**పాట్నా:** [illegible]


నాడు రావణుడి అంతం కోసం
TEAM YELLOW
నేడు జగనాసురుడి విముక్తి కోసం